270) బౌళి

ప॥ కల్ల జుమ్మీ రమణుడ కలగీ నిందుకేమతి । తొల్లిటి నీగుణమెట్టు తోచెనో కాని ॥

చ॥ ఆడ జుమ్మీ నిన్ను నేడు అంతచులకనిమాట । వాడికె నీకెట్టు నిందవచ్చెనోగాని ।
తోడ వేగువెట్ట సుమ్మీ దొరవు నీమీదనేను । యేడ నిన్నెవ్వతె సందేహించెనో కాని ॥

చ॥ నవ్వ జుమ్మీ నేనిన్ను నాతులయీ సభలోన । అవ్వలనీమీదనెట్టు అంటెనో కాని ।
యెవ్వరితో చెప్ప జుమ్మీ యిట్టునట్టు అని నిన్ను । దవ్వులనీ కాక యెట్టుతగిలెనో కాని ॥

చ॥ చూడ జుమ్మీ నిన్ను నేను చురుకున గుండెనాట । ఆడనే నీవెట్టు గుఱియైతివో కాని ।
వేడుక శ్రీవేంకటేశ వెలయ నన్ను గూడితి । వాడుకో లిదే సుమ్మీ ఆనతిత్తుగాని ॥